చొప్పదండి: రామడుగు మండలం వెదిరలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి: రామడుగు మండలం రుద్రారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గడపగడపకూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

చొప్పదండి: రామడుగు మండలం తిర్మలాపూర్‌లో..

- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

చొప్పదండి, (రామడుగు), నవంబర్ 5: మండలంలోని వెలిచాల, రుద్రారం, కొక్కెరకుంట, రామచంద్రాపూర్, చిప్పకుర్తి, షానగర్, శ్రీరాములపల్లె, వెదిర, లక్ష్మీపూర్, రంగసాయిపల్లె, దత్తోజిపేట, తిర్మలాపూర్, గోపాల్‌రావుపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటు వేసి సుంకెరవిశంకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సీనియర్ నాయకుడు కలిగేటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, నాయకులు పూడూరి మల్లేశం, హరికృష్ణ, కొలిపాక మల్లేశం, పాపిరెడ్డి, రేండ్ల మల్లేశం, పురాణం రమేశ్, సుద్దాల మల్లేశం, రఘు, బాల రాజు, కమలాకర్, నాగరాజు, తిరుపతి, మధు, శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొడిమ్యాల మండలంలో..

కొడిమ్యాల, నవంబర్ 5: మండలంలోని కొడిమ్యాల, డబ్బుతిమ్మాయపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీ సామల్ల లక్ష్మణ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ అంకం రాజేశం, బండి రాజేందర్‌గౌడ్, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాయిత రాజు, కొత్తూరి స్వామి, సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో..

కొడిమ్యాల: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న మహిళలు

కొడిమ్యాల: డబ్బు తిమ్మాయపల్లి లో ఓటు అభ్యర్థిస్తున్న కృష్ణారావు

# నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు..

కొడిమ్యాల, నవంబర్ 5: చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బీఆర్ఎస్ మండల నాయకులు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, తిప్పాయిపల్లి, శ్రీరాములపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీపై మేడిపల్లి అసత్య ఆరోపణలు చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే ఓట్లు రావని సూచించారు. మేడిపల్లి ఏ పార్టీలోకి ఎప్పుడు మారుతావో తెలియని పరిస్థితి నియోజకవర్గంలో ఉందన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. చొప్పదండి ప్రజలు స్థానికుడైన సుంకె రవిశంకర్‌కు ఓట్లు వేసి గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రసాద్, రైతు బంధు సమితి జిల్లా మెంబర్ బండపెల్లి అంజన్‌కుమార్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నేరెళ్ల మహేశ్, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు గుండు రాజ్‌కుమార్, నాయకులు బోనగిరి లక్ష్మీనర్సయ్య, కొత్తూరి స్వామి, నారాయణ, మహేశ్, తదితరులున్నారు.

**మేడిపలి సత్యంకు బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక**

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## నేడు ఎన్నికల ప్రచారం

గంగాధర, నవంబర్ 5: మండలంలోని గర్శకుర్తిలో సోమవారం ఉదయం 8.30 గంటలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం చేస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే, మధ్యాహ్నం 3.30 గంటలకు మంగపేట, 4.30 గంటలకు చెర్లపల్లి, 6.30 గంటలకు కాచిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రవిశంకర్ ప్రచారం చేస్తారని పేర్కొన్నారు. మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన నూతన కార్యవర్గసభ్యులు

చొప్పదండి, నవంబర్ 5: పట్టణంలో రెయిన్‌బో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా కీర్తి కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల సాగర్, క్యాషియర్‌గా రాచకొండ అంజయ్య, సలహాదారులుగా గనవేని లచ్చయ్య, పిట్టల నర్సయ్య, రైటర్‌గా పిట్టల లచ్చయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రెయిన్‌బో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బాలాగౌడ్

గంగాధర, నవంబర్ 5: మండలంలోని గర్శకుర్తి గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఎన్నికల ప్రచారం చేస్తారని గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలాగౌడ్ తెలిపారు. మండలంలోని మధురానగర్‌లో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రచారానికి మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పుల్కం గంగన్న, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, నాయకులు అట్ల శేఖర్‌రెడ్డి, వేముల అంజి, దానె ఓదెలు, సుంకె అనిల్, బండారి శ్రీనివాస్, గంగాధర సంపత్, ఇరుగురాల రవి, మారం యువరాజ్, తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు 'గెల్లు' పరామర్శ

గంగాధర, నవంబర్ 5: మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మి, మడుపు తిరుపతిరెడ్డి ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాలను ఆదివారం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇక్కడ సర్పంచ్ జోగు లక్ష్మీరాజం, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్, గంగాధర, చొప్పదండి బీఆర్ఎస్‌వై అధ్యక్షులు సుంకె అనిల్, మారం యువరాజ్, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, నాయకులు సుంకె దీక్షిత్, రావన్, నితీశ్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గెల్లు శ్రీనివాస్ యాదవ్